


రంగులేయండి

## చెప్పుకోండి

- పెద్ద ఇంటిలో పొట్టివాణ్ని. నిలబెడితే ఇంటి నిండా నేనే?
  **- దీపం**
- పుట్టినపుడు లేవు. తర్వాత వచ్చి.. ఆ తర్వాత పోయేవి?
  **- దంతాలు**
- పువ్వుల్లో అందరికీ పనికొచ్చే పువ్వు?
  **- పత్తి పువ్వు**

## దారి చూపండి







**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**



**పైన ఉన్న బుల్లి డైనోసార్.. ముత్యాన్ని చేరే దారి చూపండి.**

**ఒకపారి** నస్రుద్దీన్, ఆయినె సోపతాయినె కలిసి మాట్లాడుకుంట.. గప్పాలు గొడుతున్నరు. అంతట్లకే సోపతాయినెకు ఒక ముచ్చట మతిలకు అచ్చింది. ''అవ్ మియా! ఏండ్లకెల్లి నిన్ను సూత్తున్న. ఎప్పటికి ఒక్క తీర్గనే గొడుతున్నవు గనీ.. ఆడాడ ఎంటికలు తెల్లవడ్డయి. అవుగాని.. నీ ఉమరెంత?'' అంట అడిగిండు. దానికి నస్రుద్దీన్ వెంటనే.. ''ఏముంది మియా! గంతే.. పచాస్!' అంట జెప్పిండు. ''అగో! అయిదేండ్ల కిందసుత గంతే జెప్పినవ్! గిప్పుడూ 'పచాస్' అనే జెప్తున్నవు.. గట్లెట్ల?'' అంట అన్నడు. ''అవుమల్ల.. నీకెర్కే గదా! నేను ఎన్నడైనా, ఏడైనా.. ఒక్కమాట మీన్నే ఉంట!'' అనుకుంట పోయిండు. నస్రుద్దీన్.

# మాటమీద



## పెద్దల మాట

శక్తి అనేది శారీరకమైన సామర్థ్యం నుంచి రాదు. మనసులోని కోరిక నుంచి వస్తుంది.

**- మహాత్మా గాంధీ.**



## మీకు తెలుసా?

**సీతాకోకచిలుకలు** వాటి పాదాలతో ఆహారాన్ని రుచి చూస్తాయి. వీటికి ముందు దశ అయిన గొంగళిపురుగుల్లోనూ ఇదే వ్యవస్థ ఉంటుంది. ఆహారాన్ని గుర్తించడంలో సాయపడే సెన్సార్లు.. వాటి పాదాల్లోనే ఉంటాయి మరి.



## పద్యం - భావం

**అనువుగానిచోట నధికులమనరాదు**
**కొంచెముండుటెల్ల కొదువ గాదు**
**కొండ అద్దమందు కొంచమై యుండదా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** మనకు తగని ప్రదేశంలో.. మనం గొప్పవాళ్లమనీ, ఎక్కువనీ అనడం మంచిదికాదు. మనకున్న గొప్పతనాన్ని, ఆధిక్యతను అక్కడ ప్రదర్శించకపోయినంత మాత్రాన.. మన ఔన్నత్యానికి ఎలాంటి భంగం కలగదు. కొండ ఎంత పెద్దదైనా.. అద్దంలో చూసినప్పుడు చిన్నగానే కనిపిస్తుంది కదా!